నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,29 మార్చి 2025


## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా పెట్టినట్టు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం పిఠాపురం పట్టణ ఎస్ఐ వి.మణికుమార్ పర్యవేక్షణలో..స్పెషల్ పార్టీ పోలీసులు మరియు పిఠాపురం పట్టణ స్టేషన్ సిబ్బందితో కలిసి పిఠాపురం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్ళు మరియు పట్టణ శివారు ప్రాంతాలైన ఉప్పాడ రైల్వే గేట్, ఓల్డ్ షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతాల్లోనూ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిని, గంజాయి సేవించే వారిని గుర్తించడానికి డ్రోన్ కెమెరాతో ఏరియల్ సర్వే చేయడమైనదని తెలిపారు.

### ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా

# పటిష్ట కార్యాచరణ అవసరం





**- కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రానున్న వేసవి మాసాల్లో వడగాడ్పులు, త్రాగునీటి ఎద్దడి నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా అధికారులను కోరారు.శుక్రవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరునారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎమ్మెల్సీ కర్రిపద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన రాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొనగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ఇటీవల రాజధాని అమరావతిలో రాష్ట్రముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో కాకినాడ జిల్లా అభివృద్ధికి సంబంధించిన జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అంశాలు, వాటిపై ముఖ్యమంత్రి చేసిన సూచనలు, ఆదేశాల అమలు గురించి ప్రజాప్రతినిధులు,అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా కాకినాడ జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ పథకం క్రింద 10 వేల గృహాలపై 2 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో ఈ యూనిట్ల కోసం ఇప్పటివరకూ 5,086 ధరఖాస్తులు అందగా 3230 కిలోవాట్ల సామర్థ్యం మేరకు 890 యూనిట్లు నెలకొల్పారని, మిగిలిన లక్ష్య సాధనకు ఎనర్జీ అసిస్టెంట్లతో పథకం గురించి విస్తృతంగాఅవగాహనకల్పించి ధరఖాస్తులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయించాలన్నారు. ఇళ్లపై సోలార్ పానళ్లు పెట్టే వీలులోని ఎస్సి లబ్దిదారుల యూనిట్లను ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్ ను వారికి ఉచితంగా అందిచాలని సూచించి, ఇందుకు అనువైన భూములు గుర్తించాలని కోరారు. జిల్లాల్లో వడగాడ్పుల కారణంగా ఒక్కమరణం కూడా జరకుండా చూడాలని ముఖ్యమంత్రి జారీచేసారని,

- తరువాయి 2లో..



### మత సామరస్యానికి

# ప్రతీక రంజాన్

**- కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, సర్వ మానవాళి సుఖసంతోషాలు రంజాన్ ప్రార్ధనల ముఖ్యోద్దేశ్యం అని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు.ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్‌లో మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 'ఇఫ్తార్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత చేకూరుతుందన్నారు. రంజాన్‌మాసంఎంతో పవిత్రమైనదని,ఓర్పు,సహనం,ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నది రంజాన్ ఉపవాస దీక్షల ప్రధాన సందేశమన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు.మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాదని, వాటిని సద్వినియోగంచేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఇదేవిధంగా మత సామరస్యం తో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేసిన చిన్నారులతో, ముస్లిం మత పెద్దలతో కలిసి 'ఇఫ్తార్'

- తరువాయి 2లో..

### ట్రస్ట్ హాస్పిటల్స్ తరఫున ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాల కొనుగోలుకు

### రూ.6 లక్షల విరాళం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ట్రస్ట్ హాస్పిటల్స్ (సర్వోత్తమ్ హెల్త్ కేర్ (ప్రైవేట్‌లిమిటెడ్) తరఫున సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.కల్యాణ్ చక్రవర్తి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులలో భాగంగా రూ. 6 లక్షల విరాళాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగలికి అందజేశారు. ఈ నిధులను కాకినాడ

- తరువాయి 2లో..




# మనం ఎదుగుదాం..

## మన చుట్టూ ఉండే వారిని ఎదిగేలా చేద్దాం

-జిల్లా స్థాయి అధికారిక ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి.ప్రశాంతి
-హాజరైన శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎస్పీ డి నరసింహా కిషోర్, జెసి చిన్న రాముడు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు, ఇక్కడ హాజరైన ప్రతీ ఒక్కరికీ, జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పందిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక

- తరువాయి 2లో..

### విద్యతోనే

# ఉన్నత శిఖరాలు సాధ్యం

-విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి
-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**కాజులూరు,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలుసాధించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్రకార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికపాఠశాలకుదాత, క్షత్రియ పరిషత్ సభ్యులు జంపనశ్రీనివాసరాజు సమకూర్చిన రూ. 3లక్షలతో నూతనంగా నిర్మించిన భోజనశాల, సరస్వతీ దేవి విగ్రహాన్ని విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకుల సమక్షంలో

- తరువాయి 2లో..

# ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా పటిష్ట కార్యాచరణ అవసరం

మొదటిపేజి తరువాయి

ఇందుకు అవసరమైన వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వేసవి మాసాల్లో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారణకు గ్రామీణ ప్రాంతాలలో 12.82 లక్షలుతోను, పట్టణ ప్రాంతాల్లో కోటీ 72 లక్షలతోను యాక్షన్ ప్లాన్ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయంలో ఖర్చు, శ్రమ తగ్గించే డ్రోన్ల వినియోగాన్ని విస్తృతం చేసే అంశంపై చర్చలో జిల్లాలో 30 మందికి డ్రోన్ పైలట్ శిక్షణ కల్పించామని ఆ శాఖ జెడి వివరించగా, డ్రోన్ల సేవలు పొందిన రైతులతో త్వరలో వర్కు షాపు నిర్వహించి వారి అనుభవాల ఆధారంగా తదుపరి కార్యాచరణకు రూపకల్పన చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి ముఖ్యమంత్రి సూచించిన విధంగా జిల్లాలోని 3.50 లక్షల పశువులకు అవసరమైన 25లక్షల టన్నుల పశుగ్రాసం ఉత్పాదనకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పన సమీక్షలో జిల్లాలో ఇప్పటి వరకూ 37 జాబ్ మేళాలు నిర్వహించి 2681 మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని, రానున్న మూడు నెలల్లో 50 పెద్ద కంపెనీలతో డ్రైవ్ లు నిర్వహించి మరో 3వేలు ఉద్యోగాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జాబ్ మేళాలు నిర్వహణ సమాచారాన్ని తమకు తెలియజేస్తే, మరింత ఎక్కువ మంది యువత వాటిని సద్వినియోగం చేసుకునేలా చూస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. 1000కోట్ల అంచనా తో ఏలేరు, పిబిసి కాల్వల ఆధునీకరణకు డిపిఆర్ సమర్పించామని నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ పనులు చేపట్టే లోపు గత వరదల జరిగిన నష్టాలకు తాత్కాలిక పునరుద్ధరణ సత్వరం చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఉప్పాడ వద్ద కోతకు గురౌతున్న సముద్ర తీర రక్షణకు సీ వాల్ నిర్మాణాన్ని ఎన్డిఎంఏ ద్వారా 323 కోట్ల నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదించామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్డిఎంఏకు కన్ఫిర్మేషన్ పంపాల్సి ఉందని కలెక్టర్ తెలుపగా, ఈమేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జయలక్ష్మి మాక్ సొసైటీలో జరిగిన 582 కోట్ల నిధుల దుర్వినియోగం వల్ల 20 వేల కుటుంబాలు నష్టపోయాయని, బాధితులు ఆవేదనతో మరణిస్తున్నారని, ఈ అంశంపై సత్వర న్యాయం బాధితులకు కల్పించాలని ప్రజాప్రతినిధులు కోరారు.సమావేశంలో చర్చించిన అంశాలపై సత్వర చర్యలను చేపట్టాలని మంత్రి నారాయణ ఆయా శాఖల అధికారులను కోరారు. అనంతరం సమావేశంలో చర్చించిన పై అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఊడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** నర్సిపూడి గ్రామ దేవత ఊడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందుగా గ్రామంలో ఇటీవల ప్రతిష్ఠించిన శ్రీ కోదండరామ స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యానందరావును ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని,చిత్రపటాన్ని అందజేశారు.

# మనం ఎదుగుదాం..

మొదటిపేజి తరువాయి

శాసన సభ్యులు, ఎస్పీలతో కలిసి ఉపవాస దీక్ష విరమింప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇఫ్తార్ విందు ఉపసంహరణ కేవలం ఉపవాస దీక్ష విరమింప చెయ్యడం కాదు, మనకి ఉన్నదాన్ని మరొకరితో పంచుకోవడం అన్న సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. దైవంపై నమ్మకం కలుగ చేసే గొప్ప గ్రంథం ఖురాన్ అన్నారు. మనకు జీవితాన్ని ఇచ్చిన దేవుడును ప్రార్థన చేయడం ద్వారా ప్రతి రోజు ఐదుసార్లు గుర్తుకు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా దాతృత్వం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే మాసం రంజాన్ అన్నారు. మనకు ఉన్నది ఐదుగురితో పంచుకోవడం, హజ్ యాత్ర చెయ్యడం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే విషయాలు అన్నారు. రంజాన్ మాసం ఇచ్చే గొప్ప పిలువు దాతృత్వం అన్నారు. అదే స్ఫూర్తితో రంజాన్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి నాంది పలికిందన్నారు. సంఘటితంగా ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు, పేదరికం లేని సమాజ స్థాపన సాధ్యం అన్నారు. ఇటువంటి ఒక మంచి కార్యక్రమం లో నన్ను కూడా పాల్గొనే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రమశిక్షణ దాతృత్వం తో ముస్లిం సోదరులందరూ అల్లా ఆశీస్సులతో కొరకు ఈ రంజాన్ మాసంలో ఎంతో పవిత్రముగా ఉపవాస దీక్షలను చేస్తారన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్తను గుర్తు చేసుకోవాలన్నారు. నగరంలో నెల రోజులుగా పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి మసీదులో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. మైనార్టీల అభివృద్ధి అభ్యున్నతి కొరకు రు. 1300 కోట్లు అదనంగా కలుపుకొని మొత్తం రు. 5300 కోట్లు వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిందన్నారు. 2014-2019 అప్పటి శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు గారు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రు. 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. తాడితోట మసీదు వద్ద రు.3 లక్షల రూపాయలు తన సొంత ఖర్చుతో షెడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 46 డివిజన్లో ఐఎస్ఆర్ మసీదు వద్ద కూడా రు. 7 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీ సోదరుల అభ్యున్నతి కొరకు వారు తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతమయ్యే దిశగా శాసనసభ్యులుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మరొకసారి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉన్న పెద్దలందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన ఇఫ్తార్ ఇందు కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలో కూడా ఇఫ్తార్ ఇందు కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించుకుంటున్న మన్నారు . మతం అనేది విశ్వాసం, నమ్మకం అన్నారు. ముస్లింలకు కురాన్, క్రిస్టియన్ కు బైబిల్, హిందువులకు భగవద్గీతగా వున్న అన్ని మత గ్రంథాల సారాంశం మంచిని బోధించడమే అని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో అనేక కులాలు అనేక మతాలు ఉన్నప్పటికీ మనమందరం ఐకమత్యంగా ఉండి రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. రంజాన్ సందర్భంగా మరొకసారి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, సహనానికి, తోటి వారికి తనకి ఉన్నదాన్ని పంచడం అనే గొప్ప సందేశం ఇచ్చే రంజాన్ మాసం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ, సమాజం యొక్క మంచిని కోరుకుంటూ సమాజ శ్రేయస్సు ఆకాంక్షించే విధంగా రంజాన్ ఉపవాస దీక్ష కార్యక్రమం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. అజ్మీర్ దర్గా వద్ద జరిగే కార్యక్రమంలో సుమారు 70 నుంచి 80 వేల మంది పాల్గొన్నా, ఒక్క కానిస్టేబుల్ లేకుండా అక్కడ క్రమశిక్షణ కలిగిన తీరును ప్రదర్శించడం ఎంతో స్ఫూర్తి ఇచ్చినట్లు తెలిపారు. ఈ వేడుకలలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పీ, డి. నరసింహ కిషోర్, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డివోలు ఆర్ కృష్ణ నాయక్, రాజాన గరం, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు బత్తుల రామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చ య్య చౌదరి, యం. డి. అబ్దుల్లా, ఎస్. కె. అమీర్ రాజా, బషీర్ భాయ్, రో యల్ మజ్జిద్ గురు వు, మహ బూబ్ ఖాన్, మహ బూబ్ జానీ బాషా ఖాన్, జానీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మొదటిపేజి తరువాయి

విందులో కలెక్టర్ పాల్గొన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఈరంజాన్మాసంలో కటిక ఉపవాసం చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ ఉంటారని ఆయనఅన్నారు.ప్రభుత్వం ముస్లింల కు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈరోజు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరు అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమంఏర్పాటు చేసినందుకు ధన్య వాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ముస్లింపండుగమతసామ రస్యానికి ప్రతీక అని, ముస్లింలతో సోదర భావంతో అందరం కలిసి మెలిసి ఉంటున్నామని ఆయనతెలిపారు.ముస్లింసోదరులకు ఎన్నో కార్యక్రమాలు చేశామని తెలిపారు. ముస్లింలకు ఏఅవసరం ఉన్న నేను వారికి అండగా ఉంటానని ఈసందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ముస్లిం మతపెద్దలు ప్రభృతులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ హాస్పిటల్స్ తరఫున ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాల కొనుగోలుకు రూ.6 లక్షల విరాళం

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని పల్మనరీ మెడిసిన్ విభాగానికి బ్రాంకో స్కోప్‌వంటి ఆధునిక పరికరాల కొనుగోలుకు వినియోగించాలని డాక్టర్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఈ చర్య ద్వారా ఆర్థికంగా బలహీనంగా ఉన్న గిరిజనులు,పేదలకుమెరుగైనవైద్య సదుపాయాలు అందించాలన్న సంకల్పంతో ఈ విరాళాన్ని అందించారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

మొదటిపేజి తరువాయి

మంత్రి ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నేటి ఆధునికయుగంలో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, ఉత్తమ విద్యతో, ప్రణాళికలతో లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్యవిద్యార్థుల యొక్క భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం గొప్ప కలలను కని వాటి సాకారానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అత్యుత్తమ బోధన, మెరుగైన సౌకర్యాలుఅందించేందుకువిశేష కృషి జరుగుతుందన్నారు. రూ. 3 లక్షలు వెచ్చించి విద్యార్థుల కోసం భోజన శాల నిర్మించిన క్షత్రియ పరిషత్ సభ్యులు జంపన శ్రీనివాసరాజును మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వానికి దాతల సహకారం తోడైతే విద్యారంగం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ కు అనుకుని ఉన్న చెరువును ఆట స్థలంగా అభివృద్ధి చేయాలని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డేవిడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్త్రీ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

**- ఎబిఎన్‌పిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.రామ్మోహన్**




**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యమని, స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కొవ్వూరు ఎ బి ఎన్ పి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. రామ్మోహన్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అవంతి పాండేషన్ ఆధ్వర్యంలో కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు, మహిళా సిబ్బందికి మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. డా.జి.స్వరూప మహిళల్లో ఋతు పరిశుభ్రత, హెచ్ పీవీ టీకా ఆవశ్యకత పై వివరించారు. ఈ కార్యక్రమంలో అవంతి పాండేషన్ ప్రతినిధి ఎఎఫ్ ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రేపటినుండి సిఆర్‌సి కళాపరిషత్ నాటికల పోటీలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న రుగ్మతలను అసమానతులను ఎత్తిచూపుతూ విలువలను వినోదాన్ని రంగరించి ప్రజలను ఎంతగానో అలరించి చైతన్యవంతులు చేస్తూ సినిమా రంగానికి తల్లి లాంటి నాటక రంగం మసకబారుతున్న వేళ వాటికి ఊపిరి పోయాలనే ఉద్దేశంతో నాటికల ను ప్రోత్సహించే విధంగా రావులపాలెం సిఆర్‌సి ఈ పోటీలను గత 25 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందని సిఅర్‌సి అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రావులపాలెం సిఆర్సి ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటక పరిషత్ వైభవం తగ్గకుండా మా వంతు కృషి చేస్తామని దానికి ప్రజల సహకారం కావాలని తాము ఏర్పాటు చేయబోయే నాటిక పోటీలను మీరంతా వచ్చి తిలకించాలని వారు ప్రజలను కోరారు. ఈ పోటీలు మార్చి 30, 31 ఏప్రిల్ ఒకటో తేదీల్లో జరగనున్నాయని 30వ తేదీన విడాకులు కావాలి,చిగురు మేఘం, 31 తేదీన స్వేచ్ఛ,బ్రహ్మ స్వరూపం, ఇది రహదారి కాదు,వర్క్ ఫ్రం హెూం అలాగే ఆఖరి రోజు జనరల్ బోగీలు, అలా ఎలా నాటికలు ప్రదర్శింపబడుతున్నాయని వారు తెలిపారు. పోటీలకు సిఆర్సి నాటక కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ సినీ ఆర్టిస్ట్ తనికెళ్ల భరణితో పాటు కోట శంకర్రావు, గౌతమ్ రాజు, గుండు సుదర్శన్, ప్రవీణ్, జోగి నాయుడు, నైన, నెల్లూరు హరిబాబు, సారిక రామచంద్రరావు, ఆర్టిస్టులు పాల్గొంటారన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఐదు గంటలకు కాటన్ కళా పురస్కారాన్ని తనికెళ్ల భరణి చేతులమీదుగా మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకర్రావుకి అందజేయనున్నట్లు తెలిపారు. అదే రోజు ప్రతి ఏటా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిఆర్సి ఆధ్వర్యంలోఏర్పాటు చేసే మజ్జిగ చలివేంద్రం పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

సిఆర్‌సి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిఆర్‌సి సభ్యులు ఈ ఏడాది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో ఉగాదినాడు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నూతన కార్యవర్గం సిఆర్సి రూప శిల్పి, కన్వీనర్‌గా డాక్టర్ విక్టరీ వెంకట్ రెడ్డి వ్యవహరిస్తారని గౌరవ అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధ్యక్షులుగా తాడి నాగ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లిమిల్లి వీర రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా చిన్నంతేజా రెడ్డి, ట్రెజరర్ గా కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దండు వెంకట సూర్యనారాయణ రాజు, కళాపరిషత్ డైరెక్టర్‌గా కే.సూర్య, ఇతర డైరెక్టర్‌గా మల్లిడి అంజనీ కుమార్ రెడ్డి, పడాల సత్యనారాయణ రెడ్డి, నడింపల్లి వెంకట సుబ్బరాజు వర్మ, రుద్రరాజు వెంకట సీతారామాంజనేయ రాజు, కుడుపూడి శ్రీనివాసరావు, శక్తి సూర్య భాస్కర్ రెడ్డి, కేశవరపు రంగనాయకులు, సత్తి రాజశేఖర్ రెడ్డి, సింగంశెట్టి నాగేశ్వరరావు తో కూడిన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు వారు తెలిపారు. అదే రోజు సిఆర్‌సి ఓల్డ్ ఏజ్ హెూమ్ నూతన కార్యవర్గం కూడా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా వేగేశ్న రామరాజు, ఉపాధ్యక్షులుగా నందం సత్యనారాయణ, కార్యదర్శిగా గొలుగూరి వెంకటరెడ్డి, సహకార కాదర్శిగా సిహెచ్ గోపాలకృష్ణ, ట్రెజరర్‌గా నల్లిమిల్లి సూర్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లుగా చింతా రామకృష్ణారెడ్డి, సయ్యపురాజు రామకృష్ణంరాజు, మల్లిడి విజయభాస్కర్ రెడ్డి, చప్పిడి వరప్రసాద్, తేతలి సత్యనారాయణ రెడ్డి, మల్లిడి ఆంజనేయ రెడ్డి (సిటీ అంజి), చవ్వాకుల బాబురావు, మన్యం ప్రదీప్, చిర్ల కనిక రెడ్డి, సత్తి కృష్ణ చైతన్య రెడ్డి తో కూడిన ఓల్డ్ ఏజ్ హెూం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కూడా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి ప్రధాన కార్యదర్శి నల్లిమెల్లి రాఘవరెడ్డి, కళాపరిషత్ డైరెక్టర్, ధనలక్ష్మి టైల్స్ అధినేత సూర్య, డైరెక్టర్లు పడాల సత్యనారాయణ రెడ్డి, సత్తి సూర్య భాస్కర్ రెడ్డి, సింగంశెట్టి నాగేశ్వరరావు, కేశవరపు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణకు ఘన స్వాగతం









కాకినాడ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కి విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు స్వాగతం పలికారు.

# త్యాగానికి, సహనానికి ప్రత్యేకగా పవిత్ర రంజాన్ పండుగ

**– కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగ త్యాగానికి సహనానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అబుల్ కలాం ఆజాద్ ముస్లిం సాధికార నందు మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదిన మన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలను పెంపొందిస్తుందన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, స్థానిక శాసన సభ్యులు ఆనందరావు మాట్లాడుతూ ఇస్లాం ధర్మంలో ఈమాన్ (విశ్వాసం) నమాజ్, రోజా, జకాత్, హజ్ యాత్ర ముఖ్యమైనవనీ, వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయమని, ఓ విధంగా చెప్పాలంటే ఈనెలంతా ముస్లింలకు శిక్షణ కాలం వంటిదన్నారు. నమాజ్ లో పఠించే ఖురాన్ సూక్తులు దైవ అదేశాలకు అనుగుణమైన జీవితం గడిపేందుకు ఎలాగైతే ఉపకరిస్తాయో రంజాన్ ఉపవాసాలు సైతం మనిషిలో మనోనిగ్రహం, సహనం, స్థైర్యం, దైవ భీతి, దాతృత్వం పెంపొందిస్తాయన్నారు.

పండుగలు జీవన స్రవంతిలో భాగమైన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయన్నారు. అన్ని మతాల పండుగలు వెనుక ఒక సందేశం దాగి ఉండి మానవాళికి హితాన్ని బోధిస్తుందన్నారు. ధార్మిక చింతనల కలయికగా ఆవిర్భవించిందే రంజాన్ పండుగ అన్నారు. ఈ పండుగ మానవులో అత్యున్నత మానవీయ విలువలను, పరస్పర ప్రేమాను రాగాలను పెంపొందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎంతగానో పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, డిఆర్ఓ రాజకుమారి డీఈవో షేక్ సలీం భాష, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సునీల్ కుమార్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**– బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం**

**– వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి గ్రామంలో గురు వారం రాత్రిఅగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన మొగిలి పెద సత్తిబాబు, మొగిలి కృష్ణ కుటుంబాలను వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. గిరిబాబు వద్ద బాధిత కుటుంబాలు సర్వం కోల్పోయామని, మా జీవనాధారం కోసం హైదరాబాదులో ఉంటున్నామని, రాత్రి అకస్మా త్తుగా ఇళ్ళుకాలిపోయాయని బంధువులు చెప్పడంతో గ్రామానికివచ్చి చూసేటప్పటికి కట్టుకోవడానికి బట్టలు కూడా మిగలలేదని తమ గోడును వెల్లబోసుకోవడంతో సమస్యను తక్షణమే ఉన్నత అధికా రులతో గిరిబాబు ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం తక్షణమే ఆదుకునేలా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుం బాలకు పక్కా ఇల్లుళ్లు నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహకా రాన్ని అందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం, 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని గిరిబాబు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ ఇటువంటి ఘటన దురదృష్టక రమన్నారు.

## సత్య దేవునికి పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం రానున్న శ్రీరామ నవమి సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా మల్లెల వీర రాఘవరావు, విశాఖపట్నం వాస్తవ్యులు దీక్షా వస్త్రములు మరియు దువ్వాడ వాస్తవ్యులు కాశీ పట్టు వస్త్రములు సమర్పించారు. మరియు లక్కీ షోరూం విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీనివాస్ రావు, దత్తయ్య, స్వామి ఉగాది పర్వ దినం సందర్భంగా శ్రీ స్వామివారికి, అమ్మ వారికి మరియు అన్ని ఉపాలయ ములకు పట్టు వస్త్రములు సమర్పించియున్నారు. దేవస్థానం అధికారులు దాతలను అభినందించారు.

## జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడి





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడి చేసి జిల్లా రిజిస్ట్రార్ కే.ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ కే.శ్రీనివాసరెడ్డి, డాక్యుమెంట్ రైటర్ వి.జగదీష్‌లను అదుపులో తీసుకున్నారు. శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ బాబు విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కిషోర్ బాబు మాట్లాడుతూ తునికి చెందిన రాయి రమేష్‌బాబు తన భార్య పేరు మీద ఉన్న సమతా గ్యాస్ ఏజెన్సీ సంస్థ రిజిస్ట్రేషన్‌ను తన పేరుకు బదిలీ చేయాలని రిజిస్ట్రేషన్ అధికారులను సంప్రదించగా అందుకు వారు లక్ష రూపాయలు అవుతుందని డాక్యుమెంట్ రైటర్ ద్వారా ఇవ్వాలని సూచించారన్నారు. ఈ సమాచారం తమాకు రావడంతో అక్కడ మాటు వేయగా డాక్యుమెంట్ రైటర్ జగదీష్ లక్ష రూపాయలు తీసుకుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. పూర్తి వివరాలు సేకరించగా వీరిలో జిల్లా రిజిస్ట్రార్ కే.ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఉందని తేలిందన్నారు. వీర వద్దనుండి కళంకితమైన నగదు లక్ష రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే ఆనందరావు, శ్రీనివాస్ రెడ్డిల నుండి లక్ష 15 వేల రూపాయలు కూడా స్వాధీనపరుచుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ కే.శ్రీనివాసరెడ్డి, డాక్యుమెంట్ రైటర్ వి.జగదీష్‌ను అదుపులో తీసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఈ దాడుల్లో సిఐలు ఎన్.వి.భాస్కర్, వై.సతీష్, డి.వాసు కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# వందన్ వికాస కేంద్రాల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు





**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో జీడిమామిడి పిక్కలు అమ్ముకునే రైతులు దళారీ వ్యాపారులు వల్ల మోసపోకుండా వందన్ వికాస కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచించారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు, వెలుగు అధికారులుతో వందన్ వికాస కేంద్రాలు ద్వారా జీడి పిక్కలు కొనుగోలు చేయడంపై శుక్రవారం నిర్వహించిన వర్క్ షాపుకు రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు శిరీష దేవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీడిమామిడి పిక్కల రైతులు దళారుల దగ్గర మోసపోకుండా ఎక్కడికక్కడ జీడి పిక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీడి పిక్కల ప్రాసెస్ ఫ్యాక్టరీ రంపచోడవరంలో ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జీడి మామిడి పిక్కలు వందన్ వికాస్ కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు మార్కెట్ కు పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో విడివికే లకు జీడిపిక్కలు అమ్మే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కలిసికట్టుగా అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈనెల 30వ తేదీన రంపచోడవరంలో జీడి మామిడి పిక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జీడి మామిడి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో విడీవీకె లకు జీడిపిక్కలు కొనుగోలు చేయుటకు ఐటీడీఏ ద్వారా నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కొనుగోలు చేసిన జీడి పిక్కలకు ప్రాసెసింగ్ అనంతరం మార్కెట్ కు పంపడం జరుగుతుందన్నారు. జీడి పిక్కలు ద్వారా వచ్చిన ఆదాయం వీడివీకె సభ్యులకు సమానంగా పంచడం జరుగుతుందని ఆయన అన్నారు. వీడివీకె సభ్యులకు సిహెచ్ అనిల్ కుమార్ అమరావతి ఎండి ద్వారా ఒక యాప్ ఏర్పాటు చేసి ఈ యాప్ ద్వారా జీడి పిక్కలు లావాదేవీలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసుకొనే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. విడీపీకి లు ద్వారా జీడిమామిడి పిక్కలు, పసుపు, చింతపండు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అన్ని మండలాల్లో యాక్షన్ ప్లాన్ ప్రకారం జీడిపిక్కల కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జీడి మామిడి రైతులు వీడి వీకేలకు జీడిపిక్కలు అమ్మే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. జీడిపిక్కల రైతులు తూకాలలో, దళారులతో మోసపోకుండా ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతీ వీడీవీకే కు బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏజెన్సీలో ప్రస్తుతం 114 వందన్ వికాస కేంద్రాలు ఉన్నాయని, వందన్ వికాస కేంద్రాలు ద్వారా జీడిమామిడి పిక్కల రైతులకు, వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్లకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి యస్. దేగలయ్య, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, డీపీయం లు అపర్ణ, పరమేశ్వరరావు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, ఏపిఎంలు, విడివికే ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం మచిలీపట్నంకు చెందిన గ్రంధి అనిల్ కుమార్, సుప్రియ దంపతులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్డెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలను సంప్రదాయభద్దంగా, ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 30వ తేదీన ఉగాది వేడుకలను కాకినాడ పట్టణంలోని సూర్య కళా మందిరంలో నిర్వహిస్తున్నామన్నారు. తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచించారు. ఉగాది పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయశాఖ నిర్వహించాలని ఆదేశించారు. వేదిక అలంకరణ బాధ్యతలను ఉద్యానశాఖకు, వేదికపై బ్యాక్‌డ్రాప్ ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను సమాచార పౌరసంబంధాల శాఖ నిర్వహించాలన్నారు.

అతిథులకు ఆహ్వానం, ఇతర ప్రోటోకాల్ బాధ్యతలను కాకినాడ ఆర్డీవో చూడాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులకు



కేటాయించిన విధులను సమర్ధవంతంగా సమిష్టిగా నిర్వహించి, ఉగాది వేడుకలను కాకినాడ జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, మెప్మా పీడీ బి.ప్రియంవద, హార్టికల్చర్ ఏడీ మల్లికార్జున, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే.టీ.సుధాకర్, జిల్లా దేవాదాయశాఖ అధికారి సుబ్బారావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదికి భక్తులకు అందుబాటులో తిరుమల లడ్డూ ప్రసాదం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో ఉగాది సందర్భంగా భక్తులకు అందుబాటులో తిరుమల లడ్డూ ప్రసాదం ఉంటుందని దేవస్థానం అధికారులు తెలిపారు. కాగా గోవిందగిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో శుక్రవారం అభిషేక సేవ జరిగింది. ఆదివారం ఉదయం గం. 8:30ని.లకు ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీవారికి మేల్చాట్ వస్త్రం హైదరాబాద్ వాస్తవ్యులు మిత్రా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, అమ్మవార్లకు వస్త్రాలు రాజమండ్రి వాస్తవ్యులు గురు ప్రసాద్ సమర్పించారు. అలాగే శ్రీవారికి వెండి కిరీటం కాకినాడ వాస్తవ్యులు సుధాకర్ దంపతులు సహకుటుంబంగా సమర్పించారు. కాగా ప్రతీ నెల రెండో శనివారం తిరుమల తిరుపతి నుండి వచ్చే లడ్డూ ప్రసాదం ఉగాది సందర్భంగా ఆదివారం నాడు భక్తులకు విక్రయించడానికి అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆలయ అధికారులు నారాయణ రాజు తెలియచేశారు. భక్తులు ఇచ్చిన విరాళములతో ప్రతీ శుక్రవారం, శనివారం, ఆదివారం రోజులలో మధ్యహ్నం 12:00 గంటలకు అన్నపసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసే భక్తులు విధిగా కవర్లు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## గరుడ సింహ హంస వాహనాలపై విహరించిన స్వామివారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామివారి అధ్యయనోత్సవాలు మూడవరోజు ఘనంగా జరుగుతున్నాయి. గోదావరి నది జల సంగ్రహణం విశేష అర్చన కైకర్యం ఆయుర దివ్య ప్రబంధ పారాయణ, విశేష ప్రబంధ పారాయణం, గరుడ, సింహ, హంస వాహనాలపై గ్రామోత్సవం తదితర కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,19,10,877లు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శుక్రవారంనాడు హుండీల ఆదాయాన్ని నిత్య కళ్యాణమండపంలో, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్ సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 25 గ్రాములు, సిల్వర్ 512 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 46, మలేషియా రిగ్గిట్ 15, సౌదీ అరేబియా రియల్స్ 5, ఆస్ట్రేలియా డాలర్స్ 20, యూఏఈ దర్హాంస్ 105 వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్‌తో ఎంఓయుపై చర్చ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం మధ్యాహ్నం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఆస్ట్రేలియాలోని యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్ మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయుపై చర్చ జరిగింది. జెఎన్‌టియుకె నుండి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ గారు, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు విచ్చేయగా యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్ ప్రో-వైస్ ఛాన్సలర్ (గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్) డా.అలగ్జాండర్ ఒనిస్కీ, సౌత్ ఏసియా యూనివర్శిటీ డ్రైవ్ అసోసియేట్ డైరెక్టర్ డా.గుర్‌ప్రీత్ సింగ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్)డైరెక్టర్ ప్రొ.ఏ.స్వర ణకుమారి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీ ముఖ్యంగా సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్ & మేనేజ్‌మెంట్ విభాగాలలో విద్యార్థులకు యుజి & పిజి కోర్సులను అందిస్తుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రపంచీకరణకు అనుగుణంగా పరిశ్రమలకు అనుసంధానం చేస్తూ పాఠ్యాంశాలను రూపొందిస్తే విద్యార్థులు ఎంట్రప్రెన్యూర్స్‌గాను, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకుంటారన్నారు. యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్‌తో ఎంఓయు కుదుర్చుకోవడం ద్వారా రెండు విశ్వవిద్యాలయాలు తమ అధ్యాపకులు, విభాగాల మధ్య ప్రత్యక్ష పరిచయాన్ని, సహకారాన్ని ప్రోత్సహిస్తాయన్నారు. ముఖ్యంగా ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్, శిక్షణా కార్యక్రమాలు, జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రొఫెషనల్ టీచింగ్ & కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్, మల్టీ డిసిప్లినరీ ప్రోగ్రామ్‌లను సంయుక్తంగా చేపట్టవచ్చునన్నారు. అలాగే ఉమ్మడి విద్యా కార్యక్రమాల అభివృద్ధి, జాయింట్ కాన్ఫరెన్స్‌లు, కేపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం ద్వారా తమ యూనివర్శిటీ విద్య విధానంలో అంతర్జాతీయీకరణ వైపు అడుగులు వేస్తున్నట్లు అవుతుందన్నారు.యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్ ప్రో-వైస్ ఛాన్సలర్ డా.అలగ్జాండర్ ఒనిస్కీ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీతో ఎంఓయు కుదుర్చుకుంటే ఇరు యూనివర్శిటీల అధ్యాపకుల బోధనా నైపుణ్యం మరింత పెంపొందుతుందన్నారు. దీనిలో భాగంగా బ్యాచిలర్స్ మరియు మాస్టర్స్ కోర్సుల విద్యార్థుల కొరకు అభ్యసనా పద్ధతులను అభివృద్ధి చేయడంతో పాటు స్టూడెంట్ & అకడమిక్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్‌లో రీసెర్చ్ విద్యార్థులు పరిశోధనలు చేసేందుకు గాను అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన రీసెర్చ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో తమ యూనివర్శిటీలోని విభాగాలు ఉత్తమ ర్యాంకులు కలిగి ఉన్నాయన్నారు. క్వాలిటీ ఇండికేటర్‌తో కూడిన అభ్యసన మరియు సాంకేతికతను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. తమ యూనివర్శిటీలో 92శాతం మంది విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.అనంతరం ఉపకులపతి ప్రొ.సిఎస్ఆం కె.ప్రసాద్, యూనివర్శిటీ ఆఫ్ న్యూకాజిల్ ప్రో-వైస్ ఛాన్సలర్ డా.అలగ్జాండర్ ఒనిస్కీలు ఎంఓయు కుదుర్చుకునేందుకు సుముఖత వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.జి.ఏసు రత్నం, ప్రొ.బి.బాలకృష్ణ, ప్రొ.వి.శ్రీనివాసులు, ప్రొ.ఏ.గోపాలకృష్ణ, ప్రొ.జి.పద్మ జారాణి, ప్రొ.కె.రాము, ప్రొ.బి.టి.కృష్ణ, ప్రొ.యు.వి.రత్నకుమారి, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, మాజీ ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30, 31 తేదిలలో రిజిస్ట్రేషన్ విధులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 30 ఉగాది, 31 రంజాన్ పండుగల సెలవులు అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆదివారం 30వ తేది ఉగాధి, 31 సోమవారం రంజాన్ ఉదయం 11 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రిజిస్ట్రేషన్లు నిర్వహించడం జరుగుతుందని, అలాగే రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి క్రయ విక్రయదారులకు అవకాశం కల్పించినట్లు సబ్ రిజిస్ట్రార్ పి.విజయలక్ష్మీ తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రీవరదేశ వెంకన్న బ్రహ్మోత్సవాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ కరకములచే ఉత్తరాది మఠ ప్రాంగణంలో ప్రతిష్టించబడిన శ్రీ వరదేశ వెంకటేశ్వర స్వామి ప్రధమ వార్షిక బ్రహ్మోత్సవాలు పదిరోజులపాటు మఠాధికారి సుధా పండితులు జయతీర్థఆచార్ పగడాల ఆధ్వర్యంలో ఘనంగా భక్తుల సహకారంతో జరిగింది. చాతుర్మాస్య దీక్షను స్వామీజీ నిర్వహించే ఈ ప్రాంగణంలో ఇంతటి విశేషమైన శ్రీ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించి ఈ ప్రాంతం అంతా కలియుగ వైకుంఠంగా తీర్చిదిద్దారని పలువురు పండిత జయతీర్థ ఆచార్ సేవలను ప్రశంసించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అద్భుతమైన మహిమ గలిగిన హెూమాలను నిర్వహించారు. అందులో మన్యుసూక్త హెూమము, శ్రీ సూక్త హెూమము, నారాయణ మహా మంత్ర హెూమము, పవమాన హెూమము, వాసుదేవ మహా మంత్ర హెూమము, రథోత్సవంగా హెూమము రిత్వికలచే నిర్వహించబడింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి జరిగే విధంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం తెలుగు రాష్ట్రాలలో మఠ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయంగా పండితులు భక్తులు కీర్తిస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విశ్వక్సేన ఉత్సవం, శేష వాహనం, మోహిని అవతార అలంకార వాహన ఉత్సవం, అశ్వవాహనం, సింహ వాహనం, గజవాహనం, గరుడ వాహనం, హనుమద్వాహనం లలో శ్రీ భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సంజీవని ముఖ్య పురాణ భజన మండలి, లక్ష్మిశొభార భజన మండలి, వేదవ్యాసభజన మండలి, పరిమిళ భజన మండలి, శ్రీకృష్ణపూర్ణ బోధ భజన మండలి, రాఘవేంద్ర భజన మండలి, విజయ విట్టల భజన మండలి, మాత విశ్వా భజన మండలి, జయసత్యభోధ సుధామృతభజన మండలి, వేదవ్యాసకృష్ణ భజన మండలి, రాఘవేంద్ర భజన మండలి, గాయత్రి భజన మండలి, సమీద భజన మండలి, పవమాన భజన మండలి, వ్యాసదాస భజన మండలి, మారుతిభజన మండలి, వరదేంద్ర భజన మండలి, సత్య ప్రమోద భజన మండలి, శ్రీమదానంద నిలయ భజన మండలి సభ్యులచే అద్భుతమైన దాసర కీర్తనలను ఆలపించి భక్తులను భక్తి భావనలో అలరింప చేశారు. ఈ విశేష కార్యక్రమాలలో ఉత్తరాధిమఠ జయతీర్ద విద్యాపీఠ ప్రిన్సిపాల్ పండితులు సత్యధ్యానాచార్ కట్టి మరియు పండితులు విద్యాధీశాచార్ గుత్తల్ ప్రభుతులు విశేషప్రవచనాలు చేసారు. పండితులు కానుగోవి వాసుదేవాచార్, పద్మనాభ ఆచార్య, రాఘవేంద్ర ఆచార్య, మాధవాచార్య, రమాకాంతాచర్య, యదునందనాచర్య, ప్రసన్నాచార్య, ప్రదీప్, రమేష్ కరణం, లక్ష్మణరావు, నరసింహారావు నాలం, అరవింద కుమార్, హనుమంత ఆచార్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. పలు నృత్య సంస్థలకు చెందిన సభ్యులు అధ్బుత ప్రదర్శనతో సభికులను అలరింపచేసారు.

## స్కూల్స్‌లో వాటర్ బెల్స్ - విద్యాశాఖాధికారులు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండల పరిధిలో గల అన్ని పాఠశాలలలోను ఉదయం 10నుండి12 మధ్య మూడు సార్లు వాటర్ బెల్స్ మోగించాలని జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఇన్‌చార్జి డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ, ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఉదయం 10గంటలకు మొదటి బెల్, 11 గంటలకు రెండవసారి, 12 గంటలకు మూడవసారి బెల్‌లు మోగించను న్నారని, బెల్ మోగిన వెంటనే ఉపాధ్యాయులు క్లాస్‌లు చెబుతున్న వెంటనే నిలుపుదల చేసి ప్రతీ విద్యార్థి మంచినీరు త్రాగేలా చూడాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు.

## ఇకెవైసిపికి గడువు పెంచాలని సిపిఎం, ప్రజా సంఘాల డిమాండ్



**పెద్దాపురం, మేజర్ న్యూస్:** రేషన్‌కార్డులో నమోదైన సభ్యులందరూ ఇకెవైసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో రేషన్ డిపోల వద్ద రేషన్ కార్డుదారులు మండుటెండలో నిలబడి అవస్థలు పడుతున్నారు. శుక్రవారం సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, సిఐటియు నాయకులు చింతల సత్యనారా యణ, ప్రజా సంఘాల నాయకులు, నాగంపేటలోని మున్సిపల్ పాఠశాల సమీపంలో గల రేషన్ డిపో వద్ద ఇకెవైసి నమోదు పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కార్డుదారులు తాము ఎండలో నిలబడి అవ స్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేయగా, సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు స్థానిక అధికారులను సంప్రదించి, ఇకెవైసి గడువును పెంచాలని, ఎండతీవ్రత దృష్ట్యా కార్డుదారులకు నీడ, మంచినీరు ఏర్పాటు చేయాలని, వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు భవిత పిల్లలకు ఉపకరణాలు అందజేత


**- ముఖ్య అతిధిగా పాల్గొననున్న ఎమ్మెల్యే రాజప్ప**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సామర్లకోట మండలాల పరిధిలో గల విద్యాశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న భవిత కేంద్రం ద్వారా శనివారం నిర్వహించుచున్న భవిత విద్యార్థులకు ఉపకరణాలు అందజేత కార్యక్రమం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా స్థానిక లూథరన్ హైస్కూల్ నందు ఉదయం నిర్వహించబడునని, భవిత సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ భవిత దివ్యాంగులైన పిల్లలకు వీల్ ఛైర్లు, ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్రెయిలీ కిట్స్ అందజేయబడునని ఈ కార్యక్రమానికి లబ్దిదారులు, వారి తల్లితండ్రులు హాజరు కావా లని సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఫోటోలు తీసుకురావాలని బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# జెఎన్టీయుకెలో మెగా రక్తదాన శిబిరం




కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ మరియు కాకినాడలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్, అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ కె.శివకుమార్‌లు పాల్గొనగా జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం అతిథులు జ్యోతిప్రజ్వలన గావించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు మాట్లాడుతూ కాకినాడలోని రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రంలోనే ఉత్తమ సంస్థగా పేరొందిందన్నారు. గత ఏడాది లక్ష యూనిట్ల రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి వైద్య నిమిత్తం అందజేయడం జరిగిందని, అలాగే తలసేమియాతో బాధపడుతున్న 150మంది చిన్నారులకు ప్రతీ నెలా ఉచితంగా రక్తాన్ని ఎక్కించడం జరుగుతుందన్నారు. ప్రతీ రక్తదాత ప్రాణాలను కాపాడే దైవంతో సమానమన్నారు. రక్తదానం అనేది ఎవరైనా చేయవచ్చునని, 18 సంవత్సరాలు నిండిన పురుషులు మూడు నెలలకు ఒకసారి, మహిళలు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ గారు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, సమాజానికి మరియు ప్రజా అవసరాల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. యువత సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ చికిత్సా విధానం, అవగాహన సదస్సులు, విద్యార్థుల జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు, సేవా కార్యక్రమాల పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖతో యుసిఇకె ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు, ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్‌ల సమక్షంలో యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ జిల్లా శాఖ సెక్రటరీ కె.శివకుమార్‌లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు.

ముందుగా జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న యూత్ రెడ్‌క్రాస్ వింగ్‌ను ముఖ్యఅతిథి, అతిథులు ప్రారంభించారు. జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లో యూత్ రెడ్‌క్రాస్ వింగ్‌ను విధిగా ప్రారంభించి సేవా కార్యక్రమాలు చేపట్టడం, విపత్తులు, అత్యవసర సమయాలలో ఉపశమనం అందించేలా కార్యక్రమాలు నిర్వహించడం, ఆహ్లాదకరమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా తగిన చర్యలు చేపట్టాలని ఉపకులపతి సూచించారు. ఈ నేపథ్యంలో రక్తదానం చేసిన జెఎన్‌టియుకె టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బందిని, యుసిఇకె విద్యార్థులను, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్‌ఎస్–ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు అత్యవసర పరిస్థితులలో అవసరమైన వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమన్నారు. జెఎన్‌టియుకె మరియు యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని జెఎన్‌టియుకె టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, యుసిఇకె మరియు అనుబంధ కళాశాలలకు చెందిన 250మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు రక్తదానం చేయగా వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఐటి & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, మాజీ ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, జెఎన్‌టియుకె మరియు యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె.రమణాజీ, ఎంవిఎస్‌వి.కిరణ్మయి, డా.పి.వీరలక్ష్మి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైవే ఫుట్‌పాత్‌ను ఢీకొని నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని సూరంపాలెం గ్రామం వద్ద నేషనల్ హైవే ఫుట్పాతును డి కొని ఆర్టీసీ బస్సు నిలిసిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రంనర్సీపట్నం నుండి సుమారు 60 మంది ప్రయాణికులతో కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సూరం పాలెం గ్రామం వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా బస్సు ముందు భాగంలో యాక్షిల్ విరిగి టైర్లు దెబ్బ తినడం జరిగింది. కండక్టర్ ప్రయాణికులను వేరే బస్సు ఎక్కించి పంపినట్లు సమాచారం.

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై పారదర్శక విచారణ జరపాలి

**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మహసేన రాజేష్ డిమాండ్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై పారదర్శక విచారణ జరపాలని కోరుతూ కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ కు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మహసేన రాజేష్ శుక్రవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సోదరుల అనుమానాలను నివృత్తి చేస్తూ సిసి టీవీ ఫుటేజ్ లను, పోస్టుమార్టం రిపోర్టను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ ప్రగడాల మృతి దర్యాప్తులో పోలీసుల నిర్లక్ష్యం కనిపిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి. చంద్రబాబు, మంత్రి లోకేష్ లను తప్పుదోవ పట్టించే విధంగా పోలీసుల పనితీరు ఉందని ఆక్షేపణ వ్యక్తం చేశారు. కొవ్వూరు టోల్ గేట్‌కి ముందే అయనపై దాడి జరిగినట్టు అనుమానిస్తున్నామని, కొవ్వూరు –అనంతపల్లి టోల్‌గేట్‌ల మధ్య ఉన్న దాదాపు 8 సీసీ కెమెరాల ఫుటేజ్ టైంతో పాటు వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. దర్యాప్తులో జాప్యం వహించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్ర కారుతో ఉద్దేశ్య పూర్వకంగా గుద్ది చంపారని మాకు అనుమానం ఉందని, ఆ కారు ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్ళింది? ఆ కారు వివరాలను వెంటనే బయట పెట్టాలని కోరారు. విజయవాడ నుండి కొవ్వూరు వరకు అయన దాటిన టోల్ గేట్ ఫుటేజ్ వివరాలను బయటపెట్టాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, ఏపీ రాష్ట్ర మహా సేన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా మహా సేన అధ్యక్షుడు వి. పృథ్వి రాజ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహా సేన అధ్యక్షులు వై. రవీంద్ర, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వై. రాము, రాజోలు నియోజకవర్గం ఇంచార్జ్ మోకా మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరిగా కొవ్వూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం హెూరాహెూరిగా జరిగాయి. బార్ అసోసియేషన్‌లో మొత్తం 227 ఉండగా 208 ఓట్లు పొలయ్యాయి. లెక్కింపు అనంతరం 43 ఓట్లు అధిక్యతతో అధ్యక్షులుగా వర్రే నాగ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ముంగమూరి నాగమణి, జనరల్ సెక్రటరీగా రాజాన వీర వెంకట సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీగా పీతల ఆనంద గెరట బాబు, ట్రెజరర్‌గా టి.రవీంద్ర, స్పోర్ట్స్ సెక్రటరీగా జె.భరత్ చంద్ర విజయం సాధించారు. ఎన్నికల అధికారులుగా ఏలూరి గోపాలకృష్ణ, తాడేపల్లి ప్రభాకర్ రావు, ఎండివి ప్రభాకర్‌లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

## పంచాయతీ రోడ్డు ఇరువైపులా తవ్వేశారు

**– వాహనదారులకు పొంచివున్న ప్రమాదం**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం గ్రామ పంచాయతీ అధికారులు అలసత్వం వాహనదారులు పాలిట మృత్యు శకటంగా మారింది. వివరాల్లోకి వెళితే ధవళేశ్వరం గ్రామంలో అగ్రహారం రోడ్డు నుండి హైవే వెళ్ళే పీవీఆర్ స్టేడియం రోడ్డులో లారీలు వెళుతున్నాయని కావాలని రోడ్డుకి ఇరువైపులా గొయ్యి లాగా చెయ్యడంతో వాహనదారులు పలు ప్రమాదాలకు గురి అవుతున్నారు..కనీసం హెచ్చరిక బోర్డ్ లు కూడా లేకపోవడంతో కార్లు,లారీలు స్కూల్ బస్‌లు ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని వాహనదారులు చెపుతున్నారు. కోకోకోలా, ఇనో సాల్ట్, హార్లిక్స్ ఫ్యాక్టరీ, కలెక్టర్ ఆఫీసు తదితర కార్యాలయాలకు ఈ రోడ్డు ద్వారా నిత్యం ఉద్యోగస్తులు రాక పోకలు సాగిస్తూ ఉంటారు. ధవళేశ్వరం గ్రామం నుండి హైవేకి దగ్గర మార్గం కావడంతో ఈ రోడ్డు ద్వారా నిత్యం వాహనదారులు కూడా ప్రయాణిస్తారు. దగ్గర దాక వస్తే కానీ రెండుప్రక్కలా కొట్టేసిన రోడ్డు కనపడక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు చెపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు మీద దృష్టి పెట్టి సరిచేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.

## అక్షయ సేవా సమితి రూ.12,000 ఆర్థిక సహాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెంలోని ప్రముఖ సేవా సంస్థ అయిన అక్షయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అనారోగ్యంతో మంచాన్ని బారిన పడిన వ్యక్తికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు సంస్థ సభ్యులు కామగల మల్లేశ్వరరావు తెలిపారు. కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన కోలా రామారావు అను వ్యక్తి ప్రేవు సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచాన పడటంతో ఆర్థిక ఇబ్బందులతో ఆపరేషన్ చేసేందుకు ఈ సంస్థ సభ్యులను ఆర్థిక సహాయం కోరగా సంస్థ తరఫునుండి పదివేల రూపాయలు, కే.పావని వెయ్యి రూపాయలు, సుబ్బ రాజు, విజయ చెరో 500 రూపాయలు మొత్తం 12 వేల రూపాయలను సంస్థ సభ్యులు బాధితుడు రామారావుకు అందించినట్లు వారు తెలిపారు. వీరిని వారి కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు ఖాళీ లేకుండా నింపాలి

## – ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** వచ్చే విద్యా సంవత్సరంలో నూటికి నూరుశాతం ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు ఖాళీ లేకుండా నింపాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏజెన్సీలో వచ్చే విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం సీట్లు పూర్తిగా నింపాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతీ విద్యార్థి విద్యపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. వచ్చే సంవత్సరం నుండి నూతన విద్యా విధానంపై అందరూ దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుండి పాఠశాలకు, పాఠశాల నుండి హై స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ఎక్కడెక్కడ జాయిన్ అవుతున్నది ఒక జాబితా తయారు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నూటికి నూరు శాతం ఎన్రోల్మెంట్ ఉండాలని, అదేవిధంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది జాబితా తయారు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో జడ్.పి.హెచ్ పాఠశాలలలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జడ్పీ పాఠశాలలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఐదో తరగతి, పదో తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం ఎంత మంది డ్రాప్ అవుతున్నది ఆయన ఆరా తీశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం ఎంతమంది విద్యార్థులు జాయిన్ అయింది ఎన్ని సీట్లు ఖాళీగా ఉన్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఒక్క సీటు మిగలకుండా అన్ని సీట్లు నింపాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఏకలవ్య మోడల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో ఒక్క సీటు మిగలకుండా అన్ని సీట్లు నింపాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు సెలవులు నుండి తిరిగి వచ్చిన వెంటనే అన్ని తరగతులకు బేస్ లైన్ టెస్ట్ లు నిర్వహించాలని ఆయన అన్నారు. ఏజెన్సీ డీఈవో, మండల విద్యాశాఖ అధికారులు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఒక షెడ్యూల్ ప్రకారం పాఠశాలలు పరిశీలించాలన్నారు. ఏజెన్సీ పాఠశాలల్లో విద్యార్థులకు సరిగా చదువు చెప్పకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సెలవులకు వెళ్లి తిరిగి వచ్చిన వెంటనే జూన్ 25 నాటికి విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ లు చేయాలని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ఓపెన్ డిగ్రీ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పాస్ అయిన తర్వాత మార్గదర్శి ప్రోగ్రాం ద్వారా ఏ చదువులు చదవాలో విద్యార్థులకు అవగా హన కల్పించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు, విద్యపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఇంటర్ పాస్ అయిన గిరిజన విద్యార్థులకు మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్ సీట్లు పొందే విధంగా ప్రత్యేక శిక్షణ కొరకు ప్రతిపాదనలు జరుగుతు న్నాయన్నారు. విద్యపై అవగాహన కల్పించడంతో పాటు భవిత కేంద్రా లు పక్కాగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఏజెన్సీ ఉపాధ్యాయులకు ప్రత్యేక విద్యపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎండాకాలం సెలవుల్లో టీచర్లకు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ప్రత్యేక ప్రోగ్రాన్ని ఇంటి నుండే ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, మండల విద్యాశాఖ అధికా రులు సత్యనారాయణ, రామకృష్ణ, బాపన్న దొర, సూరారెడ్డి, ముత్యాల రావు, వై.వెంకన్న, పి.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపివోలు సంధ్యారాణి, ప్రసన్న, దేవమణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వసుధ, గురుకులం సెల్ అధికారి నాగేంద్ర, ఈఆర్ఎంఎస్ ప్రిన్సిపాల్ లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు చెక్కులు పంపిణీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ అళక్కి వేంకట్రామయ్య వారి సత్రం నందు వ్యవస్థాపకుల ఆశయం మేరకు శుక్రవారం, సాయంత్రం, 40 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000/-ల చొప్పున రెండు లక్షల రూపాయలను "స్కాలర్షిప్"లుగా బ్యాంకు చెక్కులను సత్రం వంశపారంపర్యం ధర్మకర్త అళక్కి కృష్ణ ఆద్వర్యంలో, సత్రం కార్యనిర్వాహణ అధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో అందజేశారు. ఈ సందర్భంగా సత్రం వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ అళక్కి వేంకట్రామయ్య గారి గొప్ప ఆశయాలను, దానశీలతను కొనియాడుతూ, వారి ఆశయాలను ఘనంగా నిర్వహిస్తున్న అళక్కి కృష్ణకి కృతజ్ఞతాభినందనలు పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్రం వంశపారంపర్య ధర్మకర్త మరియు వేదశాస్త్ర పండిత సన్మాన పరిషత్ సభ అధ్యక్షులు అళక్కి కృష్ణ తోపాటు బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు చెర్ల రామారావు, కార్యదర్శి రావులపర్తి విజయ్, సమీప ఆలయాల అర్చకులు, వేదపండితులు, సత్రం సిబ్బంది, పురజనులు పాల్గొన్నారు.

# ఐదు అంచెల విద్య వ్యవస్థ... మెరుగైన విద్య కోసం

## – కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలకు నాంది పలికిందని ఆ దిశగా ఐదు అంచెల విద్యా వ్యవస్థలు ఏర్పాటుకు సంబంధిత పాఠశాల టీచర్లు పిల్లల తల్లిదండ్రులను ఒప్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మండల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం విద్యాశాఖ ఎంఈఓ లతో సమావేశం నిర్వహించి విద్యాశాఖ చేపట్టిన ఐదు రకాల బడుల ఏర్పాటుపై చేపట్టిన సర్వేపై ఎంఈఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆరు రకాల బడులు నిర్వహించే వారిని ప్రస్తుతం విద్యాబోధనలో నాణ్యతను పెంచి అన్ని సౌకర్యాలతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా పలు సంస్కరణలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు ఆ దిశగా స్కూల్ నిర్వహణ కమిటీలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులు ఒప్పించి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్కూల్ కమిటీ వారిని సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులే ఇప్పిం చాలని ఆయన పునరు ద్ఘాటించారు. ఈ యొక్క సర్వే చర్చలు సమావేశాలు విధానాన్ని ఎంఈఓలు వీడియో చిత్రీకరణ చిత్రీకరించాలని ఆదేశిం చారు.అక్షరాస్యత శాతం పెం చేందుకే తాజా మార్పులు చేసిందని వచ్చే విద్యాసం వత్సరం నుండి అమలు చేయనుందన్నారు విద్యా రంగంలో తీసుకువచ్చే మార్పులతో ప్రభుత్వ బడుల్లో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదు రకాల విధానం అమల్లోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఎక్కడా ఒక్క స్కూల్ కూడా మూసి వేయకుండానే విధానాన్ని విద్యాశాఖ అమలు చేయనుందన్నారు దీనికి కోసం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సర్వే ద్వారా కోరి అంగీకారం పొందాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను శాటిలైట్ ఫౌండేషన్ ఫౌండేషన్, బేసిక్ ప్రాథమిక, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలుగా విభజించనున్నారు, పూర్వ ప్రాథమిక విద్య అయిన ఎల్కేజీ యుకేజ్ బోధిం చనున్నారన్నారు. ఫౌండేషన్ బడుల్లో పిపీ1,2 తరగతులను బోధిస్తారు, తర్వాత బేసిక్ ప్రాథమిక పాఠశాలలో పి వన్, టు తోపాటు ఒకటి నుండి ఐదు తరగతులు ఉంటాయన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 20 లేదా 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడను కేటాయిస్తారన్నారు. ఆదర్శ బడులు ఏర్పాటు చేయడానికి వీలులేని చోట వీటిని కొనసాగించనున్నార న్నారు. పిల్లల సామర్థ్యాలను స్థాయిలను అంచనా వేసి, ఆ స్థాయిలోనే విద్యా బోధన చేపట్టి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. తల్లిదండ్రు లకు తమ పిల్లల విద్యాబోధన పట్ల భరోసాను కల్పించేలా నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈవో షేక్ సలీమ్ భాషా, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో 30 నుంచి వసంత నవరాత్రి ఉత్సవాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఈనెల 30వ తేదీ ఉగాది రోజు నుంచి ఏప్రిల్ ఏడో తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వసంత నవరాత్రుల సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. మొదటి రోజు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన సందర్భంగా ఆలయంలో ఉదయం పంచాంగ శ్రవణం, స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వసంత నవరాత్రి పూజల్లో భీమేశ్వర స్వామికి, బాలా త్రిపుర సుందరి అమ్మవార్లకు ప్రతిరోజు పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో భక్తుల దర్శనానికి సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాల్లో సామర్లకోట పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రముఖులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆలయ అధికారి నీలకంఠం తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పిఠాపురం,మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ చేతుల మీదుగా అందజేశారు. పిఠాపురం పట్టణం 17వ వార్డుకి చెందిన రాయవరపు గీత అనువారికి రూ. 48,824/- మరియు రాయవరపు అమరావతి అను వారికి రూ. 1,02,619/- మరియు జగ్గయ్య చెరువు ప్రాంతానికి చెందినా చిట్టారపు సెల్వి అను వారికి రూ. 1,87,242/- మరియు 18వ వార్డుకు చెందిన దుర్గ శ్రీధర్ కు రూ. 1,77,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. మురాలశెట్టి ఏసు అనే వ్యక్తి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో.. వారి కుటుంబాన్ని పరామర్శించి మందుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా గుడ్ ఫ్రెండ్స్ చారిటి ద్వారా రూ. 10 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

## – పీఠాధిపతి ఉమర్ ఆలీషా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మానవ సేవే మాధవ సేవ అని, సమాజంలో ప్రతిఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ అండగా నిలవాలని శ్రీవిశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మొహిద్దీన్ బాద్షా మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో... శుక్రవారం పిఠాపురంలో 130 మంది పేదలకు బియ్యం, చీరలు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకే కాకుండా పేదలందరికీ సహాయ సహకారాలు అందించడం వల్ల భగవంతుడి కృపకు పాత్రులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఆలీషా, కబీర్ షా, హుస్సేన్ షా, తదితరులు పాల్గొన్నారు.

# చింతలు తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మ

- నేడే జాతర మహోత్సవం
- నెల రోజుల పాటు జరిగే తీర్ధ మహోత్సవం
- చంటిపిల్లల బాలారిష్ట సంరక్షణి
- చింతలూరు నూకాంబికా అమ్మణి
- తుళ్ళు బిళ్ల - వారపోతల స్వీకారిణి
- భక్తజనుల పాలిట అమృత వర్షిణి



**చింతలూరు, మేజర్ న్యూస్ :** చింతల తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 28న అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే 29న తీర్ధ మహోత్స వం, 30న ఉగాది ఉత్సవాలు ఈ ఆలయం వద్ద కన్నులపండువగా జరగనున్నాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్,డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ల ఆధ్వర్యంలో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చంటి పిల్లలకు వచ్చే పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు దరిచేరకుండా ఈ అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. అందుకనే ఈ అమ్మవారి దర్శనానికి చంటి పిల్లలతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తారు.చంటి పిల్లలతో ఇంత అధిక సంఖ్యలో ఉత్సవాలకు రావడం గోదావరి జిల్లాలలోనే కాదు కోస్తా జిల్లాలలో ఎక్కడా మరో ఆలయం ఉండదనే చెప్పాలి.నెల రోజుల పాటు ఈ అమ్మవారి తీర్థమహోత్సం జరుగుతుంది. అమ్మవారిని దర్శించుకుని కానుకలు మొక్కబడలు తీర్చుకోవడమే గాక వారపోత, తుల్లిబిళ్ళ, కావిడి కోళ్లు, గండా దీపం వంటివి ఈ ఆలయంలో భక్తులు ప్రత్యేకంగా చేయడం ఎన్నో దశాబ్దాలుగా వస్తున్న ఆచారం.

-రెండున్నర శతాబ్దాల ఆలయ చరిత్ర.. నూకాంబికా అమ్మవారి ఆలయానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అసలు విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మానానికే వినూత్న చరిత్ర ఉంది.పూర్వ కాలంలో ఆలయ నిర్మాణాన్ని తన మనోవాంఛ ప్రకారం అంటే అమ్మవారి విగ్రహాన్ని అరటి నారా ఊయలతో ఊపిన తర్వాత తన మూల విగ్రహం ఎక్కడ స్థిరంగా పడుతుందో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్ట తో పాటు ఆలయ నిర్మాణం జరిపించాల్సిందిగా అమ్మవారు ఆజ్ఞాపించినట్లు చరిత్ర చెబుతుంది. ఆ ప్రకారం పిఠాపురం మహారాజు వారి ఆర్థిక సహాయంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ చరిత్రలో పేర్కొన్నారు. అలాగే ఈ అమ్మవారు చింతలూరు వంశపు వారి ఆడపడుచు గాను ఆ చింతలూరు ఇంటిపేరు ఆ గ్రామం పేరుగా రూపాంతరం చెందినట్లు కూడా తెలపబడుచున్నది. అందుకనే ప్రతి ఏటా వార్షిక జాతర మహోత్సవ సందర్భంగా పాల్గొన మాసం శుద్ధ విదియనాడు మధ్యాహ్నం శ్రీ అమ్మవారి బుట్ట గరగ ఎత్తు మహోత్సవం ప్రారంభమై 15 రోజులు పరిసర గ్రామాలలో సంచరించి పౌర్ణమి తిథి నాడు రాత్రి నుండి మోదుగు పూలతో అలంకరించి కొత్త పూల సంబరం, పాత పూల సంబరాలు రోజు విడిచి రోజు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను తొలుత చింతలూరు పూర్ణచంద్ర ప్రభాకర రావు ఇంటి వద్ద మోదుగు పూల గరగ నివాళులు తీసుకొనుట అలాగే ప్రధాన జాతరనాటి రాత్రి ప్రథమ మొక్కుబడి చింతలూరు సత్యనారాయణ (కరణం) ఇంటిలో కొలవడం ఆచారంగా వస్తుంది.-జాతర్లకే జాతర చింతలూరు నూకాలమ్మ జాతర గ్రామదేవతలకు జాతర నిర్వహించడం మనకు తెలిసిందే.కానీ చింతలూరు నూకాలమ్మ జాతర అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటారు. తెల్లవార్లూ శరీరం గగుర్పాటు కల్పించే రీతిలో వేలాదిమంది భక్తులు సమక్షంలో, బాణాసంచా కాల్పులు, కళ్లు చెదిరే విద్యుత్ అలంకరణ మధ్య కొనసాగే ఈ జాతరను చూడడానికి రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు. అంత రంగ రంగ వైభవంగా జాతర జరుగుతుంది. ఆ మన్నాడు తీర్థ మహోత్సవం కూడా మామూలుగా ఉండదు. పెద్ద ఎత్తున భక్తులు తీర్థ మహోత్సవంలో పాల్గొంటారు. ఇక ఉగాది ఉత్సవాలు ఇక్కడ చాలా ప్రత్యేకతను సంతరిం చుకుంటాయి. ఎందుకంటే ఆ రోజున అందరూ ఉగాది వేడుకలు తమ ఇంటి వద్ద జరుపుకుంటారు. కాని చింతలూరు పరిసర ప్రాంతాల ప్రజలంతా ఈ ఆలయం వద్దే ఉగాది సందడి చేసుకుంటారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగ,వ్యాపార రీత్యా స్థిరపడిన వారంతా సంక్రాంతికి వచ్చినా రాకపోయినా ఈ ఉగాదినాడు కయచ్చితంగా వచ్చి బంధుమిత్రులుతో ఎంతో ఆనందంగా గడుపు తారు. అందుకనే ఈ ప్రాంతంలో ఉగాదికి అంత స్పెషల్ ఉంటుంది. ఆలమూరు మండలంతో పాటు మండపేట, కపిలేశ్వరపురం, రావులపాలెం, కడియం మండలాల ప్రజలు ఈ అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలుస్తూ వస్తున్నారు. ఇంటిల్లపాది ఈ అమ్మవారి దర్శనానికి తరలి వస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోల వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. ఆర్టీసీ బస్సులు అంతగా లేని రోజుల్లో ప్రైవేటు సిటీ బస్సులను ప్రత్యేకంగా ఏ ప్రాంతాలకు తిప్పేవారు. ఆ సిటీ బస్సులు కూడా లేని రోజుల్లో ఎడ్లబళ్లు, గుర్రం బండ్లు, రిక్షాలు, సైకిళ్లపై చింతలూరు అమ్మవారి ఆలయానికి తరలివచ్చేవారు.అలా వచ్చి ఇలా వెళ్లిపోకుండా ఇక్కడే వంట వార్పులతో రెండు మూడు రోజులు ఉండి వెళ్లేవారు. చివరిగా ఈ అమ్మవారి మహత్యం ఏమిటంటే ఉత్సవాలు సందర్భంగా ఆలయానికి వచ్చే ఆదాయంలో చాలామంది కక్కుర్తి పడుతుంటారు. ఎన్నో దశాబ్దాల నుంచి చేతివాటం ప్రదర్శించే వారంతా గుడి చుట్టూనే తిరుగుతారు తప్ప ఎక్కడ ఎదుగూబొదుగు ఉండదు. ఇది అమ్మవారి శాపంగా పేర్కొంటారు. ఈ అమ్మవారి ఆలయ ఆదాయానికి గండి కొట్టే వారు ఎవరూ ఆర్థికంగానూ.. కుటుంబం పరంగాను బాగుపడిన దాఖలు లేవని స్థానికులు చెబుతారు.ఎవరో చెప్పడం కాదు అక్కడ అదే జరుగుతుందనడానికి నిదర్శనం ఎన్నో సంవత్సరాల నుంచి అమ్మవారికి వచ్చే ఆదాయాన్ని కాస్తాకూస్తో తిన్నవారు ఏళ్ల తరబడి ఆ ఆలయం వద్ద సంచరించడం మినహా తనకంటూ ఓ స్థాయి పొందలేకపోతున్నారు.ఇటువంటి అమ్మవారి శాపం అధికారులకు, ఉద్యోగులకు కూడా తగిలింది. కాని అమ్మవారు మాత్రం దినదినాభివృద్ధి చెందుతూ కోట్లాది రూపాయలతో ఆలయ అభివృద్ధి చెందడమే గాక లక్షాధిమంది భక్తుల ఆదరణ పొందగలుగుతున్నారు.

# మార్చి 30న ఉగాది రోజున పి-4 విధానం ప్రారంభం

- సమాజంలో పేదరిక నిర్మూలనే లక్ష్యం
- విజయవాడలో ఆదివారం సా.5.00 గంటల నుంచి ముఖ్యమంత్రిచే ప్రారంభం
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది వారి ద్వారా అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఒక మంచి ఆశయంతో పి-4 కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలియ చేశారు. ప్రభుత్వ,ప్రవేట్,ప్రజల, భాగస్వామ్యంతో సమాజం లోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు జిల్లా నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలకు పి.4 పై వివరించి , ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా వారిని అమరావతి పి-4 ప్రారంభోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను , ఇద్దరు డ్రైవర్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. బస్సులు ద్వారా కార్యక్రమానికి తీసుకువచ్చే వారిని సురక్షితంగా వారి గమ్య స్థానాలకు తిరిగి చేర్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. నోడలు అధికారి ఆధ్వర్యంలో ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని , పోలీస్ సిబ్బందిని నియమించాలని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదరపు ఎస్పీ ఏవి సుబ్బరాజు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా ముఖ్య కార్యనిర్వణగా అధికారి ఎల్.అప్పలకొండ, డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, డిఐపిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, డ్వామా పిడి ఎం నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 30, 31 పన్ను చెల్లింపులకు ఆఖరి తేదీ

- ప్రజలు 50% వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి
- సెలవు రోజుల్లో యధావిధిగా చెల్లింపు కౌంటర్లు ఏర్పాటు
- కమీషనర్ భావన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పన్ను చెల్లింపుకి ఇంకా కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉందని, మార్చి 30, 31 తేదీ లోపు అందరూ ఇంటిపన్ను, కుళాయి పన్ను, ఖాళీ స్థలము పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ కోరారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ మాఫీ వల్ల గత మూడు రోజులగా ప్రజలు భారీ ఎత్తున పన్ను చెల్లించి వడ్డీ మాఫీ ప్రయోజనం పొందుతున్నారని, గత మూడు రోజుల్లోనే మూడు కోట్ల రూపాయలకు పైగా పన్నవసూలు జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా, ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలం పన్ను, నీటి పన్ను చెల్లించవలసిన వారందరూ కూడా రాబోయే మూడో రోజులే మిగిలి ఉన్నందున తప్పనిసరిగా పన్ను చెల్లించి వడ్డీ మాఫీ ప్రయోజనం పొందగలరని కోరారు. పబ్లిక్ హాలిడేస్ అయినా మార్చి 30 మరియు 31వ తారీకున కూడా అన్ని సచివాలయాలు మరియు మున్సిపల్ ఆఫీసు అందరూ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది అందరూ కూడా అందుబాటులో ఉంటారని, అన్ని పనులు చెల్లింపు కేంద్రాలు యధావిధిగా ఉదయం నుండే పని చేస్తాయి అన్నారు.

## 30న ఉగాది మహోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విశ్వా వసు నామ సంవత్సర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది సందర్భ ంగా ఈ నెల 30వ తేదీన స్థానిక చల్లా ఫంక్షన్ హాల్లో ఉగాది మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘ కోశాధికారి చల్లా శ్రీనివాస నిరంజన్ తెలిపారు. ఆరోజు సాయంత్రం ఐదు గంటల నుండి సంఘ అధ్యక్షులు అజ్జరపు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన ఉగాది మహోత్సవాలను జ్యోతి ప్రజ్జనులతో ప్రారంభమవు తాయని, ఐదున్నర గంటలకు వేద పఠనం నిర్వహించిన అనంతరం 6 గంటలకు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆకొండి వెంకట సూర్యనారాయణమూర్తి పంచాంగ శ్రవణ జరుగుతుందన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయవల సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానంతరం అల్పాహార విందు ఏర్పాటు చేయబడిందని ఆయన తెలిపారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ విభాగంలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యా లయం లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఒక రోజు ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇక్కడ 32 జట్లు పోస్టర్లు మరియు నమూనాల ద్వారా వారి వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎ. నాగ సాయి ప్రాజెక్టులను మూల్యాంకనం చేసి, అత్యుత్తమ వాటిని మొదటి మూడు స్థానాలకు ర్యాంక్ ఇచ్చారు. ముఖ్య అతిథి తో పాటు, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ డోలా సంజయ్ కూడా ఎక్స్‌పోను సందర్శించారు, పరిశ్రమ మరియు వినియోగదారు నిర్వచించిన సమస్యలను పరిష్కరించడానికి, వారి విద్యా జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచ సవాళ్లకు అన్వయించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని విభాగాధిపతి డాక్టర్ బి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పో విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా వారి ఆలోచనలు మెరుగుపరచడానికి మరియు నిపుణుల సూచనలు సలహాలు పొందడానికి ఒక విజ్ఞానదాయకమైన వేదికగా నిలిచింది.